## విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

వట్‌పల్లి, నవంబర్ 23: మండలంలోని పోతులబోగుడలో వీరాంజనేయ విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతికిరణ్, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానసిక ఒత్తిడి దూరం కావాలంటే దైవచింతన అలవాటు చేసుకోవాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పురాతన ఆలయాలను జీర్ణోద్ధరణ చేయడంతో పాటు, నూతన ఆలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేను, స్టేట్‌కార్పొరేషన్ చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బాలయ్య, ఆలయ నిర్వాహకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నాగల్‌గిద్ద : గంగారాం తండాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తండావాసులు

## రేవంత్‌కు పుట్టగతులుండవు

కల్హేర్/సిర్గాపూర్/నాగల్‌గిద్ద, నవంబర్ 23 : గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్‌ను అవమానపర్చిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రాబోయే రోజుల్లో పుట్టగతులుండవని పొమ్యానాయక్, కాల్వోనికుంట, మార్డి తండాల సర్పంచ్‌లు, కల్హేర్ మండల గిరిజన నాయకులు అన్నారు. గురువారం కల్హేర్ మండల పరిధిలోని పొమ్యానాయక్ తండాలో గిరిజన నాయకులు, మహిళలు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సిర్గాపూర్ మండలంలోని లక్ష్మణ్‌నాయక్ తండాలో గ్రామస్థుల ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురూ మాట్లాడుతూ నిజమైన రాజకీయ నాయకుడైతే అన్ని కులాల దేవుళ్లను అవమానపర్చరన్నారు. నారాయణఖేడ్ కాంగ్రెస్ ప్రచార సభలో పాల్గొన్న గిరిజన నాయకుడు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ఇచ్చేందుకు వెళితే పక్కకు తోసేయడం చూస్తేంటే రేవంత్‌రెడ్డి అహంకారానికి నిదర్శమన్నారు. అనంతరం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంసింగ్, మార్డి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు జలందర్, గణపతి, లక్ష్మణ్, రాంసింగ్, జగ్‌రామ్, సాగర్, లక్ష్మణ్‌నాయక్, గిరిజనులు పాల్గొన్నారు.



కల్హేర్ : పొమ్యానాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న గిరిజనులు

## బీఆర్ఎస్ గెలిస్తే రాజీనామాకు సిద్ధమా

నారాయణఖేడ్, నవంబర్ 23: నారాయణఖేడ్‌లో తాను భారీ మెజార్టీతో గెలిస్తే రేవంత్‌రెడ్డి తన టీపీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సవాల్ విసిరారు. గురువారం రాజీవ్‌చౌక్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత బుధవారం నారాయణఖేడ్‌లో నిర్వహించిన కాంగ్రెస్ బహిరంగ సభలో నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని కారుకూతలు కూసిన రేవంత్‌రెడ్డికి దమ్ముంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో వెనుకపడేయబడిన నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. పేదల భూములతో పాటు ఆలయాలు, వక్ఫ్‌బోర్డు భూములను సైతం కబ్జా చేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదన్నారు. కాంగ్రెస్‌కు ప్రజాబలం లేక తమ పార్టీ ఎంపీటీసీ, సర్పంచ్‌లను ప్రలోభపెట్టి తమ పార్టీలోకి చేర్చుకుంటున్నారన్నారు. నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని, వారే తన సైన్యమని భూపాల్‌రెడ్డి స్పష్టం చేశారు.

**రోడ్‌షోకు భారీగా తరలిరావాలి**

శుక్రవారం నారాయణఖేడ్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రోడ్‌షోకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. మధ్యాహ్నం ఒంటి గంటకు రాజీవ్ చౌక్ వద్ద నిర్వహించే రోడ్‌షోకు మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు హాజరు కానున్నారన్నారు.



కల్హేర్ : మిర్కాన్‌పేట్‌లో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేను గొంగడి కప్పి, గొర్రె పిల్లలలో సన్మానించిన నాయకులు



చౌటకూర్ : ఎమ్మెల్యే, అభ్యర్థి క్రాంతికిరణ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న శివంపేట కాంగ్రెస్ మాజీ ఉప సర్పంచ్ డాక్టర్ నసీర్‌అహ్మద్, కాంగ్రెస్ నాయకులు

# భారీ మెజార్టీ అందించాలి

- సేవ చేశా.. ప్రజలు ఆశీర్వదిస్తున్నారు
- కాంగ్రెసోళ్లకు గుణపాఠం చెప్పాలి
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్, నవంబర్ 23: ప్రజల చెంతనే ఉంటూ ప్రజా సేవ చేశానని, ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి అన్నారు. కల్హేర్ మండలం మిర్కాన్ పేట్, నాగదర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. వీరే కాకుండా గ్రామాల నుంచి 50 మంది చేరారు. నియోజకవర్గంతో పాటూ గ్రామాలను వెనుకబాటుకు గురి చేసిన కాంగ్రెస్ నాయకులకు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటేశం గుప్తా, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక**


హత్నూర, నవంబర్ 23 : హత్నూర గ్రామానికి చెందిన బీజేపీ నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్ నిఖిల్‌గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముత్యాలు, నాయకులు ప్రవీణ్‌గౌడ్, బాలకృష్ణ, శివ, ప్రవీణ్, కృష్ణ, శ్రీకాంత్, దాసుతో పాటు పలువురు మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

**అందుబాటులో ఉంటున్న మరో అవకాశం ఇవ్వండి**

చౌటకూర్, నవంబరు 23: ఎప్పుడూ అందుబాటులో ఉంటున్నానని, మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని స్థానిక శాసన సభ్యుడు, బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలంలోని కోర్పోలు, చౌటకూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. 2018లో తనను ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రజల రుణం ఎన్నటికీ మర్చిపోలేనన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు**


కాంగ్రెస్, బీజేపీ నాయకులు పలువురు ఎమ్మెల్యే, అభ్యర్థి చంటి క్రాంతికిరణ్, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం భిక్షపతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. శివంపేట గ్రామ మాజీ ఉప సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ నసీర్‌అహ్మద్, మరో సీనియర్ నాయకుడు కిష్టారెడ్డి, చౌటకూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు పల్లె జనార్దన్‌గౌడ్ తమ అనుచరులతో బీఆర్ఎస్‌లో చేరారు.



హత్నూర : మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు



కల్హేర్ : నాగదర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు



హత్నూర : గోవిందరాజ్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నిజాంపేట : జంబికుంటలో పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



అందోల్: ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు



కంగ్టి : భీంరాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



సిర్గాపూర్ : బొక్కస్‌గాంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు

## ముదిరాజ్‌లకు బీఆర్ఎస్‌లో సముచిత స్థానం

నారాయణఖేడ్, నవంబర్ 23: ఇతర పార్టీలతో పోల్చితే బీఆర్ఎస్‌లో ముదిరాజ్‌లకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కిందని ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. గురువారం నారాయణఖేడ్‌లోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను స్వయంగా సీఎం కేసీఆరే పిలిచి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించారన్నారు. తాను రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యేందుకు భూపాల్‌రెడ్డి వంటి ఎమ్మెల్యేలు 34 మంది సహకరించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో ముదిరాజ్‌ల ప్రాతినిథ్యం అవసరమని గుర్తించిన సీఎం కేసీఆర్ తనను ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి జరుగుతున్నదన్నారు.

**ముదిరాజ్‌ల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటాం**

ముదిరాజ్‌లు ఎల్లప్పుడు మహారెడ్డి కుటుంబం వెంట ఉన్నారని, తన తండ్రి వెంకట్‌రెడ్డితో పాటు తనకు, తన తమ్ముడు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వెన్నంటి ఉన్న సామాజిక వర్గం ముదిరాజ్‌లని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి విజయపాల్‌రెడ్డి అన్నారు. నీతి, నిజాయతికి పట్టుదలకు మారుపేరైన ముదిరాజ్‌ల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ, సత్యం, గంగారాం, నాయకులు వెంకట్‌రాములు, మూడ రాంచందర్, మూడ రామకృష్ణ, శేఖర్, అంబాదాస్ పాల్గొన్నారు.



ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బండా ప్రకాశ్